మీ సమస్యను
మీడియాకు చెప్పాలని ఉందా?

M.V.S.G.TILAK M.Sc., B.Ed.
Uttarandra Regional Bureau Chief
MANAM daily paper AP & TG
journalist.tilak03@gmail.com
Whatsapp : 9494524365
Please send ur news items,
we will publish it on our platform.
manamepaper.com

సంప్రదించండి



# మనం
జనం కోసం అక్షర యజ్ఞం...

ఉమ్మడి
## ఉత్తరాంధ్ర జిల్లాలు

సోమవారం | 03 | ఆగస్టు | 2026 | పేజీలు : 10


# అవయవ మార్పిడి శస్త్ర చికిత్సల కోసం బోధనాసుపత్రులను బలోపేతం చేస్తాం

### దశల వారీ చర్యలకు ప్రత్యేక కార్యాచరణ రూపకల్పన : మంత్రి సత్యకుమార్ యాదవ్



2వ పేజీలో

**విశాఖపట్నం , ఆగస్టు. 02 ( మనం న్యూస్ ) :** పేదలను దృష్టిలో పెట్టుకొని అవయవ మార్పిడి చికిత్సలు బోధనాసుపత్రుల్లోనూ ఎక్కువగా జరిగేందుకు వీలుగా ప్రత్యేక కార్యచరణ సిద్ధం చేస్తున్నామని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ వెల్లడిశీచారు. రాష్ట్రంలోని 12 ప్రభుత్వాసుపత్రులను దశలవారీగా పూర్తి స్థాయి అవయవ మార్పిడి కేంద్రాలుగా అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. జాతీయ అవయవదాన దినోత్సవం సందర్భంగా ఆదివారం విశాఖలోని ఏ యు కన్వెన్షన్ సెంటర్ లో జీవన్ దాన్ నిర్వహించిన రాష్ట్ర స్థాయి అవగాహన కార్యకమశీలో మంత్రి మాట్లాడారు. జీవన్మృతులు అవయవాలను దానం చేస్తే ఎనిమిది మందికి కొత్త జీవితం అందించవచ్చని చెప్పారు. అవయవదానంపై ప్రతి కుటుంబంలో చర్చ జరగాలని, ముందుగానే తమ నిర్ణయాన్ని కుటుంబ సభ్యులకు తెలియజేయాలని సూచించారు. రాష్ట్రంలో ఆదివారం నాటికి 5,935 మంది వివిధ



## రైతులకు ఎక్కడా ఇబ్బందులు రాకూడదు

### ఖరీఫ్‌లో సాగునీరు, ఎరువుల సరఫరాపై అధికారులకు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాలు



2వ పేజీలో

**కోటబొమ్మాళి , ఆగస్టు. 02 ( మనం న్యూస్ ):** ఖరీఫ్ సీజన్‌లో రైతులు ఎక్కడా ఇబ్బందులు పడకుండా సాగునీరు, ఎరువుల సరఫరాను సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఆహార ప్రాసెసింగ్, మత్స్యశాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఇరిగేషన్, వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. రైతుల అవసరాలే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, వారి ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ఖరీఫ్ ప్రారంభానికి ముందుగానే సాగునీటి పంపిణీపై స్పష్టమైన కార్యాచరణ రూపొందించి, ముఖ్యంగా కాలువల చివరి ఆయకట్టు ప్రాంతాలకు తొలి ప్రాధాన్యంతో నీటిని అందించాలని ఇప్పటికే పలుమార్లు ఆదేశాలు జారీ చేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. అయినప్పటికీ కొన్ని ప్రాంతాల్లో నిర్లక్ష్యం కనిపిస్తోందని, దీనిపై అధికారులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఈ సందర్భంగా అధికారులు మంత్రికి ప్రస్తుత సాగునీటి పరిస్థితిని వివరించారు. ఇస్తున్న ఇన్‌పుట్ ఆధారంగా రైతులకు సాగునీటిని విడుదల



2వ పేజీలో


## నాటక రంగానికి బళ్లారి రాఘవ సేవలు అమూల్యం

**- నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి**

**విశాఖపట్నం , ఆగస్టు. 02 ( మనం న్యూస్ ) :** ప్రసిద్ధ నాటకకర్త, ప్రముఖ న్యాయవాది, స్వాతంత్ర్య సమరయోధుడు నాటక కళాప్రపూర్ణ కీర్తిశేషులు బళ్లారి రాఘవ (తడిపత్రి రాఘవాచార్యులు) జయంతి సందర్భంగా ఆదివారం నగర పోలీస్ కమిషనర్ కార్యాలయం ఆవరణలో ఆయన చిత్ర పటానికి నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి, పుష్పమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ బళ్లారి రాఘవ ని స్మరించుకుంటూ నాటక రంగాన్ని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లిన గొప్ప మహనీయుడు బళ్లారి రాఘవ గారనీ, తెలుగు నాటకరం గానికి ఆయన అందించిన సేవలు అసమా నమైనవని, సమాజంలో మార్పు కోసం నాటకాలను ఒక ఆయుధంగా మలచుకున్నారని కొనియాడారు. క్రమశిక్షణ, సేవా భావం, సమాజ శ్రేయస్సు కోసం ఆయన చూపిన మార్గం ప్రతిఒక్కరికీ మార్గదర్శకమని పేర్కొన్నారు.

## విశాఖ రైల్వే స్టేషన్ ఆధునికీకరణకు రూ. ౨౯౯ కోట్లు

### మోడల్ టెర్మినల్‌గా తీర్చిదిద్దేందుకు కేంద్రం ఆమోదం : ఎమ్మెల్యే గణబాబు



2వ పేజీలో

**విశాఖపట్నం , ఆగస్టు. 02 ( మనం న్యూస్ ) :** విశాఖపట్నం రైల్వే స్టేషన్‌ను దేశంలోనే అత్యంత ఆధునిక సదుపాయాలు కలిగిన ఒక మోడల్ రైల్వే టెర్మినల్‌గా అద్భుతంగా తీర్చిదిద్దే దిశగా అడుగులు పడుతున్నాయని ప్రభుత్వ విప్ మరియు విశాఖ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు పి.జి.వి .ఆర్. నాయుడు (గణబాబు) తెలిపారు. సౌత్ కోస్ట్ రైల్వే పరిధిలోని విశాఖపట్నం కోచింగ్ యార్డ్ పునర్వ్యవస్థీకరణ (రీ-మోడలింగ్) మరియు స్టేషన్ మౌలిక వసతుల కల్పన కోసం రూ. 299 కోట్ల భారీ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం నుండి ఆమోదం లభించిందని, ఇది విశాఖ నగర అభివృద్ధిలో ఒక కీలక మైలురాయిగా నిలవబోతుందని ఆయన స్పష్టం చేశారు. విశాఖ రైల్వే స్టేషన్ భవిష్యత్తును మార్చబోయే ఈ కీలక ప్రాజెక్టుకు ఆమోదం తెలిపినందుకు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, కేంద్ర రైల్వే మంత్రి, భారత ప్రభుత్వానికి మరియు ఈ దిశగా ప్రత్యేక చొరవ చూపి అడుగులు వేయించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి గణబాబు ఈ సందర్భంగా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి వివరాలను ఎమ్మెల్యే గణబాబు పత్రికా ముఖంగా వెల్లడించారు

# అవయవ మార్పిడి శస్త్ర చికిత్సల కోసం బోధనాసుపత్రులను బలోపేతం చేస్తాం

**ఒకటి తరువాయి**

అవయవాల కోసం నిరీక్షిస్తున్నారని మంత్రి తెలిపారు. అవసరమైన అవయవాలు కోసం నెలలు, సంవత్సరాల పాటు ఎదురుచూస్తున్న రోగులకు సాధ్యమైనంత వరకు ప్రభుత్వ వైద్య వ్యవస్థ ద్వారానే శాశ్వత పరిష్కారం చూపాలన్నదే ఈ విధానం లక్ష్యమన్నారు.

**ప్రైవేట్ వైద్యానికే పరిమితం కాకుండా....**

'2025లో రాష్ట్రంలో జరిగిన 5 అవయవ మార్పిడి శస్త్రచికిత్సల్లో ప్రభుత్వ ఆసుపత్రుల్లో జరిగినవి కేవలం 31 మాత్రమే' అని మంత్రి పేర్కొన్నారు. అధిక వ్యయం కారణంగా పేదలు చికిత్సకు దూరంగా ఉండకుండా ఉండేందుకు దశల వారీ గా ప్రభుత్వ రంగంలో అవయవ మార్పిడి సామర్థ్యాన్ని పెంచాలని నిర్ణయించినట్లు తెలిపారు. 12 బోధన ఆసుపత్రుల్లో అవయవ సేకరణ కేంద్రాలను త్వరగా ఏర్పాటు చేసే విషయాన్ని పరిశీలిస్తున్నామని చెప్పారు. 'మొదటి దశలో విశాఖ, పలాస, కర్నూలు, విజయవాడ, గుంటూరు, తిరుపతి, కాకినాడ బోధనా స్పత్రుల్లో మూత్రపిండాల మార్పిడి సేవలను విస్తరిస్తాం. 2028 నాటికి కాలేయ మార్పిడి, 2030 నాటికి విశాఖ, విజయవాడ, కర్నూలులో గుండె మార్పిడి సేవలను ప్రారంభించేలా కార్యాచరణ రూపొందించేందుకు ఉన్న సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నాం. కూటమి ప్రభుత్వం ఏర్పడే సమయానికి రాష్ట్రంలో కేవలం మూడు అవయవ మార్పిడి కేంద్రాలు మాత్రమే ఉండగా ప్రస్తుతం వాటి సంఖ్య తొమ్మిదికి పెరిగింది. ఇప్పుడు ప్రత్యేక విధానం ద్వారా 12 ప్రభుత్వ బోధనాసుపత్రుల్లో పూర్తి స్థాయి సేవలు అందుబాటులోకి తీసుకురావడం లక్ష్యంగా పనిచేస్తున్నాం" అని వివరించారు.

**దాత కుటుంబాలకు మరింత భరోసా**

అవయవదానం చేసిన వారి కుటుంబాలకు ప్రస్తుతం అంత్యక్రియల కోసం రూ.10 వేల సాయం అందిస్తున్నామని తెలిపారు. దీనిని రూ.లక్షకు పెంచే విషయం గురిశీచి ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లానని చెప్పారు ఇదే సమయంలో అర్హులైన దాత కుటుంబ సభ్యులకు ఒప్పంద లేదా పొరుగు సేవల కింద ఉద్యోగం, ఆర్థిక పరిస్థితిని బట్టి పింఛన్ కల్పించే విషయమై ప్రభుత్వానికి విజ్ఞప్తులు అందాయని చెప్పారు.

**పెరుగుతున్నఅవయవదానం ఇంకా చాలదు**

రాష్ట్రంలో అవయవదానం క్రమంగా పెరుగుతోందని మంత్రి తెలిపారు. 2022లో 26 మంది, 2023లో 41 మంది, 2024లో 66 మంది, 2025లో 93 మంది దాతలు ముందుకొచ్చారని, 2026లో ఇప్పటివరకు 57 మంది దాతల ద్వారా 180 అవయవాలు సేకరించినట్లు వెల్లడించారు. అయినప్పటికీ అవసరాలతో పోలిస్తే ఇది చాలా తక్కువేనన్నారు. అవయవదానంపై ప్రజల్లో మరింత అవగాహన పెంచేందుకు ప్రముఖ క్రీడాకారిని పీవీ సింధు వంటి ప్రముఖులు ముందుకు రావడం అభినందనీయమని మంత్రి పేర్కొన్నారు. సినీ, క్రీడ ప్రముఖులు, సామాజిక మాధ్యమాల్లో ప్రభావం కలిగినవారంతా ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలని కోరారు. ఆ కుటుంబాల ధైర్యం ముందు మా విజయాలు చిన్నవే..ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు.. అవయవదానం ద్వారా మరొకరి జీవితంలో వెలుగు నింపుతున్న దాతల కుటుంబాలే నిజమైన విజేతలని ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు అన్నారు. తాను ఎన్నో అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని పతకాలు సాధించినప్పటికీ, కుటుంబ సభ్యుడిని కోల్పోయిన బాధలోనూ అవయవదానానికి అంగీకరించడం అన్నింటికంటే గొప్ప విషయమని పేర్కొన్నారు. అలాంటి కుటుంబాల ధైర్యం ముందు క్రీడల్లో తాను సాధించిన విజయాలు కూడా చిన్నవిగానే అనిపిస్తాయని చెప్పారు. జీవన్‌దాన్ అవయవదాతల కుటుంబ సభ్యులు తమ అనుభవాలను వివరిస్తుండగా ఎంతో భావోద్వేగానికి గురయ్యానని చెప్పారు. "నేను ఎన్నో కఠినమైన పోటీలు ఆడాను. చివరి క్షణం వరకూ విజయం కోసం పోరాడాను. అయితే అవన్నీ క్రీడలు మాత్రమే. నిజమైన జీవన పోరాటం ప్రతి రోజూ ఆసుపత్రుల్లో, అత్యవసర చికిత్స విభాగాల్లో జరుగుతోంది. మన రాష్ట్రంలో ఎంతోమంది ప్రాణాలను కాపాడే అవయవం కోసం జీవన్‌దాన్ జాబితాలో ఎదురుచూస్తున్నారు. వారు కాలంతో పోరాడుతూ ఒక అద్భుతం జరుగుతుందనే ఆశతో జీవిస్తున్నారు" అని సింధు పేర్కొన్నారు. పేరు, ప్రతిష్ఠ, విజయాల కంటే మరొకరిలో కొనసాగుతున్న గుండెచప్పుడు గొప్ప వారసత్వమని పీవీ సింధు అభిప్రాయపడ్డారు. ఒక్క అవయవదాత ఎనిమిది మంది వరకు ప్రాణాలను కాపాడగలరని ఆమె తెలిపారు. అవయవదానం మరణానికి సంబంధించిన అంశం కాదని, అది జీవితానికి ఇచ్చే అత్యున్నత గౌరవమని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జీవన్‌దాన్ కార్యక్రమం ద్వారా అవయవదానంపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, అవయవాల సేకరణ, కేటాయింపు, మార్పిడి ప్రక్రియను సమర్థంగా నిర్వహిస్తోందని పీవీ సింధు ప్రశంసించారు. రాష్ట్రంలోని యువతతో పాటు ప్రతి ఒక్కరూ జీవన్‌దాన్ పోర్టల్‌లో తమ పేరును నమోదు చేసుకొని, అవయవదాన ప్రతిజ్ఞ చేయాలని కోరారు. "మన తర్వాత కూడా మరొకరికి జీవితం అందించే అవకాశం మన చేతుల్లోనే ఉంది. మనం జీవితాన్ని బహుమతిగా అందిద్దాం" అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జీవన్ దాన్ తరఫున అవయవాల దానంపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు చర్యలు తీసుకుంటామని ముఖ్య పర్యవేక్షకులు డాక్టర్ మన్మధరావు తెలిపారు. ఆర్గాన్ ట్రాన్స్ ప్లాంట్ గ్రీఫ్ కౌన్సిలర్ మంగాదేవి ఇతరులు మాట్లాడిన వారిలో ఉన్నారు.

**భావోద్వేగ ప్రసంగాలతో నిశ్శబ్దం.. నిశ్శబ్దం**

అవయవాలను దానం చేసిన వారి కుటుంబ సభ్యుల భావోద్వేగ ప్రసంగాలతో ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో ఒక్కసారిగా నిశబ్ద వాతావరణం నెలకొంది. తాము కోల్పోయిన వారి అవయవాలతో మరొకరి ప్రాణాలు నిలబడటం దుఃఖంలో ఉన్న తమకు కాస్తశీతా ఉపశమనం లభిస్తుందని పలువురు దాతలు కుటుంబ సభ్యులు చేసిన ప్రసంగాలు సభికుల హృదయాలను తాకాయి. ఈ కుటుంబం ఔదార్యాన్ని, ధైర్యాన్ని మంత్రి సత్య కుమార్ అభినందించారు. సముచిత రీతిన సత్కరించారు

# రైతులకు ఎక్కడా ఇబ్బందులు రాకూడదు

**ఒకటి తరువాయి**

చేస్తున్నామని, కాలువల వారీగా నీటి పంపిణీని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. దీనిపై స్పందించిన మంత్రి, కేవలం నివేదికలకే పరిమితం కాకుండా ప్రతి రైతుకు సమయానికి నీరు చేరేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణను మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. అదేవిధంగా ఎరువుల సరఫరాపైనా ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి సూచించారు. రైతులకు అవసరమైన ఎరువులు ఎలాంటి కొరత లేకుండా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, పంపిణీ ప్రక్రియలో పూర్తి పారదర్శకత పాటించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. అక్రమ నిల్వలు, కృత్రిమ కొరత, అధిక ధరలకు విక్రయాలు వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. సాగునీరు, ఎరువుల పంపిణీ విషయంలో రైతుల నుంచి ఒక్క ఫిర్యాదు కూడా రాకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి స్పష్టం చేశారు. మండల, జిల్లా స్థాయిలో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. రైతుల సమస్య పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యమని, రైతు సంతృప్తే అధికారుల పనితీరుకు కొలమానమని పేర్కొన్నారు. రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, పంటల సాగుకు అవసరమైన ప్రతి సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పిస్తోందని మంత్రి తెలిపారు. ఖరీఫ్ సీజన్ విజయవంతం కావాలంటే అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, రైతు ప్రయోజనాల విషయంలో ఎలాంటి రాజీ ఉండబోదని ఆయన స్పష్టం చేశారు.

# విశాఖ రైల్వే స్టేషన్ ఆధునికీకరణకు రూ. 229 కోట్లు

**ఒకటి తరువాయి**

**ప్లాట్‌ఫామ్‌ల విస్తరణ మరియు కొత్త లైన్ల నిర్మాణం:**

పెరుగుతున్న జనాభా మరియు ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, ప్రస్తుతం ఉన్న 6 ప్లాట్‌ఫామ్‌లను విస్తరించడంతో పాటు, అదనంగా మరో 6 కొత్త ప్లాట్‌ఫామ్‌లను నిర్మించనున్నారు. అలాగే రైళ్ల రాకపోకల వేగాన్ని పెంచేందుకు వీలుగా యార్డ్‌లో కొత్తగా మరో 6 రైల్వే లేన్స్ (లైన్లు) ఏర్పాటు చేయనున్నారు. వీటితో పాటు యార్డ్‌లోని లూప్ లైన్లను, పాయింట్ జోన్లను పూర్తిగా ఆధునికీకరిస్తారు.

**తూర్పు వైపు సరికొత్త ప్రవేశ ద్వారం పార్కింగ్ సదుపాయాలు:**

ప్రయాణికుల సౌకర్యార్థం విశాఖపట్నం రైల్వే స్టేషన్‌కు తూర్పు వైపున ఒక న్యూ ఎంట్రీని క్రియేట్ చేస్తున్నారు. ప్రస్తుతం అక్కడ ఉన్న రిజర్వేషన్ సెంటర్‌ను వేరే చోటుకు మార్చి, ఆ విశాలమైన స్థలంలో అత్యాధునిక సర్ఫేస్ పార్కింగ్ సదుపాయాలను కల్పించనున్నారు. స్టేషన్ పరిసరాల్లో వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఒక సమర్థవంతమైన ట్రాఫిక్ సర్క్యులేషన్ సిస్టమ్‌ను ప్లాన్ చేశారు.

**రైళ్ల క్రాసింగ్ అడ్డంకులకు చెక్ – సమయం ఆదా:**

ప్రస్తుతం అందుబాటులో ఉన్న సాంకేతికత పరిమితుల వల్ల టెర్మినేటింగ్ రైళ్లు మరియు ఆ గుండా వెళ్లే రైళ్లు ఒకదానికొకటి అడ్డంగా రావడం వల్ల, సిగ్నల్స్ కోసం రైళ్లు ఔటర్‌లో గంటల తరబడి నిలిచిపోయే పరిస్థితి ఉంది. ఈ యార్డ్ రీ-మోడలింగ్‌లో భాగంగా అత్యాధునిక ఎలక్ట్రానిక్ ఇంటర్‌లాకింగ్ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నారు. దీనివల్ల రైళ్ల క్రాసింగ్ అడ్డంకులు పూర్తిగా తొలగిపోయి, రైళ్ల రాకపోకలు వేగవంతం అవుతాయి. ఇది అటు ప్రయాణికులకు, ఇటు రైల్వే ఆపరేషన్స్‌కు ఎంతో సమయాన్ని ఆదా చేస్తుంది.

**భవిష్యత్తు రద్దీకి పూర్తి సన్నద్ధత:**

ప్రస్తుతం విశాఖ రైల్వే స్టేషన్ ద్వారా ప్రతిరోజు సుమారు 85 వేల మంది ప్రయాణికులు, 113 రైళ్ల ద్వారా రాకపోకలు సాగిస్తున్నారు. రాబోయే కాలంలో పెరిగే రైళ్లకు, ప్రయాణికుల అవసరాలన్నింటికీ ఈ కొత్త డెవలప్‌మెంట్ ఎంతో దోహదపడుతుంది.

**దివ్యాంగులకు మరియు సామాన్యులకు అంతర్జాతీయ స్థాయి వసతులు:**

కొత్తగా రాబోయే ప్లాట్‌ఫామ్‌లలో ముఖ్యంగా దివ్యాంగులకు, వృద్ధులకు మరియు సాధారణ ప్రయాణికులందరికీ అనుకూలంగా ఉండేలా ఆధునిక ర్యాంప్‌లు , లిఫ్టులు , మరియు ఎస్కలేటర్లు వంటి అన్ని రకాల టాప్ క్లాస్ ఫెసిలిటీస్‌ను కల్పించనున్నారు అని వెల్లడించారు.

# సస్పెక్ట్ షీట్ హోల్డర్లకు గాజువాక పోలీసుల కౌన్సెలింగ్

**విశాఖపట్నం , ఆగస్టు. 02 ( మనం న్యూస్ ) :** నగర పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు గాజువాక పోలీస్ స్టేషన్‌లో ఆదివారం సస్పెక్ట్ షీట్ హోల్డర్లకు ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించారు. డీసీపీ లతా మాధురి పర్యవేక్షణలో, సీఐ జి డి . బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి గాజువాక, దువ్వాడ, స్టీల్ ప్లాంట్ పరిధికి చెందిన 80 మంది కేడీలు, బీసీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఇకపై ఆస్తి సంబంధిత నేరాలు, ఇతర నేరాలకు దూరంగా ఉండి నిజాయితీగా జీవనం సాగించాలని సూచించారు. సస్పెక్ట్ షీట్ల వల్ల కుటుంబానికి కూడా అప్రతిష్ట వస్తుందని, సమాజంలో గౌరవంగా బతకాలని హితవు పలికారు. భవిష్యత్తులో మళ్లీ నేరాలకు పాల్పడితే పీడీ యాక్ట్ , నగర బహిష్కరణ వంటి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా మంచిగా ప్రవర్తిస్తే సస్పెక్ట్ షీట్లను మూసివేయడానికి సిఫార్సు చేస్తామని తెలిపారు. ప్రతి ఆదివారం పోలీస్ స్టేషన్‌కు హాజరుకావాలని, రాత్రి తనిఖీల సమయంలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ లు హరికృష్ణ, చినరాజులు పాల్గొన్నారు.

## 39వ వార్డులో మంచినీటి సమస్యపై వైయస్సార్సీపీ ఆధ్వర్యంలో నిరసన



**విశాఖపట్నం , ఆగస్టు. 02 ( మనం న్యూస్ ) :** విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గంలోని 39వ వార్డులో లక్ష్మి టాకీస్ ఏరియా ప్రాంతం లో కొళాయిల ద్వారా మంచినీటి సరఫరా సక్రమంగా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ ఆదేశాల మేరకు 39వ వార్డు అధ్యక్షులు ఎం.డి. ముజీబ్ ఖాన్ ఆధ్వర్యంలో ఆదివారం నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, 39వ వార్డులో ప్రజలకు తగిన విధంగా మంచినీటి సరఫరా జరిగేలా సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యను నిర్లక్ష్యం చేయకుండా శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు సనపల రవీంద్ర భరత్, 39వ వార్డు యూత్ విభాగం అధ్యక్షులు ఆది, జిల్లా బూత్ కమిటీ సెక్రటరీ దానరాజు, 39వ వార్డు జనరల్ సెక్రటరీ సత్య, 39వ వార్డు ప్రచార కమిటీ అధ్యక్షులు అప్పలరాజు, 39వ వార్డు స్టూడెంట్ విభాగం అధ్యక్షులు కాసుబాబు, 39వ వార్డు జనరల్ సెక్రటరీ వెంకటి, 39వ వార్డు సీనియర్ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పీఎం పాలెం హోటల్‌లో మహిళ ఆత్మహత్య



**అనకాపల్లి , ఆగస్టు. 02 ( మనం న్యూస్ ) :** పీఎం పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని హోటల్ 365 ఇన్నోవేషన్‌లో ఒక మహిళ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం, ఆగస్టు 1న హోటల్‌లోని రూమ్ నెం. 407లో దిగిన షేక్ రషీదా బేగం అనే మహిళ ఈరోజు ఉదయం నుండి బయటకు రాలేదు. ఫోన్ చేసినా స్పందించకపోవడంతో హోటల్ సిబ్బంది పోలీసులకు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న వెంటనే పీఎం పాలెం పోలీసులు హోటల్‌కు చేరుకుని, తలుపులు లోపలి నుండి గడి పెట్టి ఉండటంతో సిబ్బంది సహాయంతో తలుపు బద్దలు కొట్టారు. లోపలికి వెళ్లి చూడగా రషీదా బేగం స్కార్ఫ్‌తో ఫ్యాన్‌కు ఉరివేసుకుని వేలాడుతూ కనిపించింది. రూమ్‌లో వెతకగా ఆమె మొబైల్ ఫోన్ తప్ప మరే ఇతర ఆధారాలు లభించలేదు.

### ప్రేమికుడి మరణంతో డిప్రెషన్

దర్యాప్తులో భాగంగా మృతురాలి స్నేహితులను విచారించగా, జులై 6న రషీదా బేగం ప్రేమికుడు లింగాల వెంకట గణేష్ హార్ట్ ఎటాక్‌తో మరణించాడని తెలిసింది. అప్పటి నుండి ఆమె తీవ్ర మానసిక ఒత్తిడిలో ఉందని, గత 10 రోజులుగా స్నేహితురాలు ఆదిలక్ష్మి వద్ద గాజువాకలో ఉంటోందని పోలీసులు తెలిపారు. మృతురాలి తల్లిదండ్రులు, బంధువులు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు చేస్తున్నామని పీఎం పాలెం సీఐ బాలకృష్ణ బి తెలిపారు.

# ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వ రెండేళ్ల విజయాలను ప్రజలకు వివరించాలి

## రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

**కోటబొమ్మాళి , ఆగస్టు. 02 ( మనం న్యూస్ ) :** కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలకు వివరించాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, పశుసంవర్ధక, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన ప్రజాదర్బార్ అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలకు పలు సూచనలు జారీ చేశారు, మంత్రి అచ్చెన్నాయుడు ఇంటింటి ప్రచార కార్యక్రమంపై దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కరపత్రాల ద్వారా ప్రజలకు స్పష్టంగా వివరించి, ప్రతి ఇంటి వివరాలను నిర్ణీత సమయంలో ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. క్లస్టర్ ఇన్‌చార్జులు, బూత్ స్థాయి నాయకులు, కార్యకర్తలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ఇంటింటికీ చేరాలని మంత్రి సూచించారు. ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి, కూటమి ప్రభుత్వం రెండేళ్లలో సాధించిన అభివృద్ధి, సంక్షేమ ఫలితాలను వివరించాలని కోరారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు పారదర్శక పాలన, వేగవంతమైన అభివృద్ధి, ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లి రెండేళ్ల పాలనలో సాధించిన విజయాలను



వివరించి, ప్రజా మద్దతును మరింత బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. గత ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వాస్తవాలతో తెలియజేస్తూనే, కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నూరు శాతం అమలు చేసే దిశగా కట్టుబడి పనిచేస్తోందని ప్రజలకు వివరించాలని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ పారదర్శక పాలన, వేగవంతమైన అభివృద్ధితో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. నందిగాం. సంతబొమ్మాళి మండలాల నాయకులు పాల్గొన్నారు,

# అశేష భక్తజన సందోహం మధ్య సింహాద్రి అప్పన్న దర్శనం

## భక్తుల సౌకర్యాలపై ఉదయం నుంచే ప్రత్యేక పర్యవేక్షణ చేసిన ఈఓ


**సింహాచలం , ఆగస్టు. 02 ( మనం న్యూస్ ) :** దక్షిణ భారత ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన సింహాచల శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో శనివారం భక్తుల రద్దీ అధికంగా నెలకొంది. వేలాదిమంది భక్తులు సింహాద్రి అప్పన్నను ప్రశాంతంగా దర్శించుకున్నారు. దేవస్థానం చేపట్టిన పకడ్బందీ ఏర్పాట్లతో దర్శన కార్యక్రమం ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా సాగింది. ఆలయ కార్యనిర్వహణాధికారి జల్లేపల్లి వెంకట్రావు ఉదయం నుంచే ఆలయ ప్రాంగణం, క్యూ లైన్లు, బస్టాండ్, నిత్య అన్నప్రసాద కేంద్రం తదితర ప్రాంతాలను అధికారులతో కలిసి పరిశీలించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వృద్ధులు, దివ్యాంగుల కోసం





బస్టాండ్ వద్ద నుంచే బ్యాటరీ కార్లను అందుబాటులో ఉంచారు. క్యూ లైన్లలో వేచి ఉన్న భక్తులకు వాలంటీర్ల ద్వారా తాగునీరు, పాలు, మజ్జిగ పంపిణీ చేశారు. అత్యవసర పరిస్థితుల కోసం వైద్య సిబ్బందిని కూడా సిద్ధంగా ఉంచారు. ఈఓ జల్లేపల్లి వెంకట్రావు స్వయంగా భక్తులతో మాట్లాడి దర్శనం, నిత్య అన్నప్రసాదం, తాగునీరు, పారిశుద్ధ్యం తదితర సౌకర్యాలపై ఆరా తీశారు. దేవస్థానం కల్పించిన ఏర్పాట్లపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఈఓ మాట్లాడుతూ, "సింహాద్రి అప్పన్నను దర్శించుకునే ప్రతి భక్తుడికి ప్రశాంతమైన, సంతృప్తికరమైన దర్శనం కల్పించడమే దేవస్థానం లక్ష్యం. అధికారులు, ఉద్యోగులు, వాలంటీర్ల సమిష్టి కృషితో భక్తులకు మెరుగైన సేవలు అందిస్తున్నాం" అని తెలిపారు.

# విశాఖ లో ఫ్రెండ్షిప్ డే వేళ విషాదం..బీచ్ లో ఇద్దరు మిత్రులు గల్లంతు



**విశాఖపట్నం , ఆగస్టు. 02 ( మనం న్యూస్ ) :** స్నేహితుల దినోత్సవం రోజున ఇరువురు స్నేహితులు సముద్రం జలాలకు పని కావడం ఈ ప్రాంతంతో తీవ్ర విషాదాన్ని నింపింది. పెదజాలరిపేటకు చెందిన చురకాల నీతు(19), రాము మరో 5 గురు స్నేహితులతో కలిసి పాత గంగవరం బీచ్ కి వెళ్లారు. అందరూ కలిసి ఒడ్డున నిలబడి ఫొటోలు దిగుతుండగా భారీ అల ఒక్కసారిగా వారిని కమ్మేసింది. ఈ క్రమంలో నీతు (17) సముద్రంలో పడిపోయారు. ఆమెను కాపాడేందుకు ప్రయత్నించిన రాము కూడా గల్లంతయ్యారు. ఈ సంఘటనపై న్యూ పోర్ట్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జనన, మరణ నమోదుకు అనుమతి తప్పనిసరి..!!

### లోక్‌సభలో సవరణ బిల్లుకు ఆమోదం..బినమోదులో కీలక మార్పులు

**ఆనందపురం , ఆగస్టు. 02 ( మనం న్యూస్ ) :** జనన, మరణ ధ్రువీకరణ పత్రాల నమోదుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కీలక సవరణ బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. నమోదును మరింత పారదర్శకంగా, విశ్వసనీయంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రతిపాదించిన ఈ సవరణల ప్రకారం, జననం లేదా మరణం సంభవించిన తేదీ నుంచి రెండేళ్లు దాటిన అనంతరం నమోదు చేయాలంటే న్యాయస్థానం అనుమతి తప్పనిసరి కానుంది. సవరణ బిల్లు ప్రకారం రెండేళ్లకు పైగా ఆలస్యంగా జనన లేదా మరణ నమోదు చేయాలనుకునే వారు సంబంధిత న్యాయ మేజిస్ట్రేట్ అనుమతి పొందాల్సి ఉంటుంది. అవసరమైన ప్రమాణపత్రాలు, ఆధారాలను పరిశీలించిన అనంతరం న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేస్తేనే నమోదు ప్రక్రియ చేపట్టనున్నారు. అనంతరం సంబంధిత అధికార యంత్రాంగం ధ్రువీకరణ పత్రాన్ని జారీ చేయనుంది. ఇప్పటి వరకు అమలులో ఉన్న పాత నిబంధనల స్థానంలో నూతన న్యాయ వ్యవస్థకు అనుగుణంగా ఈ మార్పులు తీసుకొచ్చినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఆలస్యంగా జరిగే నమోదుల్లో అక్రమాలకు తావు లేకుండా, నమోదుల విశ్వసనీ యతను మరింత బలోపేతం చేయడమే ఈ సవరణల ప్రధాన ఉద్దేశమని పేర్కొంది. అయితే, జననం లేదా మరణం జరిగిన రెండేళ్లలోపే నమోదు చేసుకునే వారికి ప్రస్తుతం అమలులో ఉన్న సాధారణ విధానమే కొనసాగనుంది. అలాంటి నమోదులకు న్యాయస్థాన అనుమతి వసరం ఉండదు. ఈ సవరణ బిల్లుకు లోక్‌సభ ఆమోదం లభించగా, చట్టంగా అమలులోకి రావడానికి మిగిలిన శాసన ప్రక్రియలు పూర్తికావాల్సి ఉంది.

## స్సెక్ట్ షీట్ హోల్డర్లకు గాజువాక పోలీసుల కౌన్సెలింగ్

**విశాఖపట్నం , ఆగస్టు. 02 ( మనం న్యూస్ ) :** నగర పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు గాజువాక పోలీస్ స్టేషన్‌లో ఆదివారం సస్పెక్ట్ షీట్ హోల్డర్లకు ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించారు. డీసీపీ లతా మాధురి పర్యవేక్షణలో, సీఐ జి డి . బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి గాజువాక, దువ్వాడ, స్టీల్ ప్లాంట్ పరిధికి చెందిన 80 మంది కేడీలు, బీసీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఇకపై ఆస్తి సంబంధిత నేరాలు, ఇతర నేరాలకు దూరంగా ఉండి నిజాయితీగా జీవనం సాగించాలని సూచించారు. సస్పెక్ట్ షీట్ల వల్ల కుటుంబానికి కూడా అప్రతిష్ట వస్తుందని, సమాజంలో గౌరవంగా బతకాలని హితవు పలికారు. భవిష్యత్తులో మళ్లీ నేరాలకు పాల్పడితే పీడీ యాక్ట్ , నగర బహిష్కరణ వంటి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా మంచిగా ప్రవర్తిస్తే సస్పెక్ట్ షీట్లను మూసివేయడానికి సిఫార్సు చేస్తామని తెలిపారు. ప్రతి ఆదివారం పోలీస్ స్టేషన్‌కు హాజరుకావాలని, రాత్రి తనిఖీల సమయంలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ లు హరికృష్ణ, చినరాజులు పాల్గొన్నారు.

## తెలుగు నాటకరంగ పితామహుడు 'బళ్లారి రాఘవ' జయంతి వేడుకలు

### జిల్లా పోలీసు కార్యాలయంలో నాట్యకళా ప్రపూర్ణునికి ఘన నివాళి



**అనకాపల్లి , ఆగస్టు. 02 ( మనం న్యూస్ ) :** తెలుగు నాటక రంగానికి చిరస్మరణీయ సేవలు అందించిన మహానటుడు, 'నాట్యకళా ప్రపూర్ణ' బళ్లారి రాఘవాచార్యులు గారి జయంతి వేడుకలను జిల్లా ఎస్పీ శవ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు జిల్లా పోలీసు కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎస్.బి. డీఎస్పీ జి.ఆర్.ఆర్.మోహన్ ఎన్‌డిపిఎస్ సెల్ సీఐ పిల్లా రమేష్ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొని, బళ్లారి రాఘవాచార్యులు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

**రంగస్థల కళకు పునాది వేసిన మహనీయుడు**

ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ బళ్లారి రాఘవ గారి సేవలను స్మరించుకున్నారు. జననం ఑ నేపథ్యం: 1880 ఆగస్టు 2న ప్రస్తుత కర్ణాటకలోని బళ్లారిలో నరసింహాచార్యులు, శేషమ్మ దంపతులకు జన్మించిన తాడిపత్రి రాఘవాచార్యులు , వృత్తిరీత్యా న్యాయవాది అయినప్పటికీ రంగస్థల



కళపై ఉన్న మక్కువతో జీవితాన్ని నాటకరంగానికే అంకితం చేశారు. సహజ నటనకు ఆద్యుడు: పౌరాణిక, చారిత్రక, సాంఘిక నాకాలలో పాత్రల్లో లీనమై నటించి "బళ్లారి రాఘవ"గా దేశవ్యాప్తంగా విశేష ఖ్యాతి గడించారు. సామాజిక సంస్కర్త: నాటకం కేవలం వినోదమే కాకుండా సామాజిక చైతన్యానికి సాధనమని నమ్మిన ఆయన, ఆ రోజుల్లోనే నాటకాల్లో మహిళా పాత్రలను మహిళలే పోషించాలనే విప్లవాత్మక అభ్యుదయ భావనను ప్రోత్సహించారు. అమరదీపం: 1946 ఏప్రిల్ 16న మద్రాసులో కన్ను మూసినప్పటికీ, ఆయన అందించిన నటన సంప్రదాయం, ఆదర్శాలు నేటికీ కళాకారులకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. ఆయన చూపిన బాటలో నడుస్తూ, తెలుగు నాటక కళను పరిరక్షించి భావితరాలకు అందించడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని అధికారులు పేర్కొన్నారు.

# 376 కోట్ల ప్రజాధనం నీటి పాలేనా..?

### ఇంజనీరింగ్ లోపమా.. లేక అధికారుల నిర్లక్ష్యమా..?

**పోలవరం జిల్లా (చింతూరు, , ఆగస్టు. 02 ( మనం న్యూస్ ) :** భద్రాచలం--చింతూరు జాతీయ రహదారి30 విస్తరణ పనులపై ఈ ప్రాంత ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. సుమారుగా రూ.376 కోట్లకు పైగా ప్రజాధనంతో చేపట్టిన 63 కిలోమీటర్ల రహదారి విస్తరణ పనులు పూర్తయిన కొద్ది కాలానికే వరద నీటిలో మునగడంతో నిర్మాణ నాణ్యతపై ప్రజలు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. పోలవరం ప్రాజెక్టు ప్రభావిత ప్రాంతంలో ఈ రహదారి నిర్మాణం జరుగుతుందనే విషయం ముందుగానే తెలిసి ఉన్నప్పటికీ, భవిష్యత్ వరద ముప్పును దృష్టిలో పెట్టుకొని శాశ్వత పరిష్కారం చూపకుండా పాత రహదారిపైనే విస్తరణ పనులు చేపట్టారని స్థానికులు ఆరోపిస్తున్నారు. గతంలో మునిగిపోయే ప్రాంతాలనే యథాతథంగా వదిలేసి పైపైన పనులు పూర్తి చేసి కాంట్రాక్టర్‌కు కోట్ల రూపాయల బిల్లులు చెల్లించారని వారు విమర్శిస్తున్నారు. స్థానికుల కథనం ప్రకారం, భద్రాచలం వద్ద గోదావరి 61 అడుగుల వరకు వచ్చినా రహదారిపై నీరు రాకుండా ఇంజినీరింగ్ ప్రణాళిక రూపొందించామని అధికారులు చెప్పినట్లు గుర్తుచేస్తున్నారు. కానీ ఇటీవల భద్రాచలం వద్ద సుమారు 51 అడుగుల వరదకే చట్టి నుంచి సింగన్నగూడెం వరకు రహదారి నీటమునగడంతో భద్రాచలం- చింతూరు మధ్య రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. అదే విధంగా నెల్లిపాక నుంచి తెలంగాణ సరిహద్దు వరకు అనేక ప్రాంతాల్లో రహదారి వరద నీటిలో మునిగిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కిలోమీటరుకు



సుమారు రూ.9 కోట్ల చొప్పున భారీ వ్యయంతో నిర్మించిన రహదారి చిన్నపాటి వరదకే పనికిరాకపోవడం ప్రజాధనం వృథా అయినట్టేనని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**విస్మరించిన ఇంజనీరింగ్ వ్యవస్థ**

భద్రాచలం ఐటిడిఏ రోడ్డును కుర్రాజులగుట్ట- లక్ష్మీపురం మీదుగా విస్తరించి నిర్మించి ఉంటే గోదావరి 70 అడుగుల వరద వచ్చినా రహదారి మునిగే పరిస్థితి ఉండేదే కాదని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. అయితే అధిక వ్యయం అవుతుందనే కారణంతో పాత రహదారినే విస్తరించి నిర్మించడం వల్లే నేడు ఈ పరిస్థితి వచ్చిందని వారు ఆరోపిస్తున్నారు. అలాగే జాతీయ రహదారి ప్రమాణాలకు అనుగుణంగా నిర్మాణం జరగలేదని, 63 కిలోమీటర్ల మార్గంలో అనేక వంకర్లు ఉండటం, అవసరమైన చోట్ల రహదారి ఎత్తు పెంచకపోవడం, పాత రహదారిపైనే విస్తరణ పనులు చేయడం వంటి అంశాలపై కూడా ప్రజలు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో భద్రాచలం –చింతూరు జాతీయ రహదారి నిర్మాణంపై కేంద్ర ప్రభుత్వం, జాతీయ రహదారుల అథారిటీ (ఎన్‌హెచ్) ఉన్నతాధికారులు సాంకేతిక విచారణ చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. నిర్మాణంలో లోపాలు, నిబంధనల ఉల్లంఘనలు లేదా అధికారుల నిర్లక్ష్యం జరిగినట్లు తేలితే సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్‌పై శాఖాపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు.

## రైతాంగానికి సబ్సిడీపై యూరియా, డీఏపీ ఎరువులను పంపిణీ

**మాడుగుల , ఆగస్టు. 02 ( మనం న్యూస్ ) :** అనకాపల్లి జిల్లా వి. మాడుగుల మండలం జాలంపల్లి గ్రామ సచివాలయంలో శనివారం రైతాంగానికి సబ్సిడీపై యూరియా, డీఏపీ ఎరువులను పంపిణీ చేశారు. స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్, ఆర్ఎంసీ-1 చైర్మన్ పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం రైతులకు నాణ్యమైన ఎరువులను సకాలంలో అందుబాటులో ఉంచేందుకు అన్ని చర్యలూ తీసుకుంటోందని తెలిపారు. రైతులు తమ పంట అవసరాలకు తగినట్లుగా మాత్రమే ఎరువులను వినియోగించి,



అధిక దిగుబడులు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామ శాఖ అధ్యక్షుడు బాణం భీమలింగేశ్వరావు, వ్యవసాయ సహాయ కుడు శ్రీనివాసరావు, వెల్ఫేర్ అసిస్టెంట్ యు. రమేష్, స్థానిక కూటమి నాయకులు మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. నేతలు, అధికారులు స్వయంగా రైతులకు యూరియా, డీఏపీ ఎరువు ల సంచులను అందజేశారు. సకాలంలో సబ్సిడీ ఎరువులు అందించినందుకు గాను స్థానిక రైతులు ప్రభుత్వానికి, ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# గిరిజన గురుకుల కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉపాధ్యాయుల సుదీర్ఘ పోరాటానికి విజయం

## మంత్రి గుమ్మడి సంధ్యారాణికి కృతజ్ఞతలు తెలిపిన ఉపాధ్యాయ సంఘ నాయకులు

**అల్లూరి జిల్లా పాడేరు , ఆగస్టు. 02 ( మనం న్యూస్ ) :** ఆంధ్రప్రదేశ్ గిరిజన సాంఘిక సంక్షేమ గురుకుల కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉపాధ్యాయుల సుదీర్ఘ పోరాటానికి ఎట్టకేలకు ఊరట లభించింది. తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం తాడేపల్లిలోని గిరిజన సంక్షేమ శాఖ ప్రధాన కార్యాలయం ఎదుట గడిచిన 13 రోజులుగా శాంతియుతంగా చేపట్టిన నిరాహార దీక్షలు విజయవంతమయ్యాయి. దీంతో అల్లూరి సీతారామరాజు జిల్లా ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయులు ఆదివారం చింతలవీధి గ్రామంలో సమావేశమై ఉపాధ్యాయుల సమస్యలపై సానుకూలంగా స్పందించి, పరిష్కారానికి చొరవ చూపిన రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణికి గిరిజన గురుకుల కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉపాధ్యాయుల సంఘం హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపింది. ఉపాధ్యాయుల పోరాటం మరియు ప్రభుత్వ సానుకూల స్పందన ఫలితంగా 274 పోస్టుల మంజూరుకుమార్గం సుగమం కావడంతో ఉపాధ్యాయ లోకంలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. సమస్య పరిష్కారంలో ఆరంభం నుండి ప్రత్యేక శ్రద్ధ చూపి, అన్ని విధాలా సహకరించిన మంత్రి గుమ్మడి సంధ్యారాణికి ఉపాధ్యాయులందరి తరఫున సంఘం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసింది. ఈ సందర్భంగా



అల్లూరి సీతారామరాజు జిల్లా ఉపాధ్యాయ సంఘ నాయకులు ఐ. శేఖర్, పీతంబరం, గణేష్, లక్ష్మణ్ తిలక్, కే. మోహన్ మాట్లాడుతూ... 13 రోజుల పాటు ఎండనక, వాననక క్రమశిక్షణతో సాగించిన పోరాటానికి దక్కిన గొప్ప విజయంగా దీనిని అభివర్ణించారు. కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉపాధ్యాయుల ఐక్యత, పట్టుదలే ఈ విజయానికి ప్రధాన కారణమని పేర్కొన్నారు. తమ సమస్యల పట్ల మానవీయ కోణంలో స్పందించి న్యాయం చేసిన ప్రభుత్వానికి, ముఖ్యంగా మంత్రివర్యులకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఎర్నమ్మ తల్లికి వైభవంగా ప్రత్యేక అభిషేకాలు



**మధురవాడ , ఆగస్టు. 02 ( మనం న్యూస్ ) :** ఆషాఢ మాసం మూడో ఆదివారం సందర్భంగా విశాఖపట్నం జిల్లా మధురవాడ మూడు గుళ్లు జంక్షన్‌లోని త్రిశక్తి దేవాలయంలో కొలువై ఉన్న ఎర్నమ్మ తల్లి అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా అమ్మవారికి పంచామృతాలు, సుగంధ ద్రవ్యాలతో మహాభిషేకం నిర్వహించారు. అనంతరం ప్రత్యేక అలంకరణ చేసి అర్చనలు, హారతి కార్యక్రమాలు ఘనంగా చేపట్టారు. పూజలు ముగిసిన తరువాత భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయ అర్చకులు నిష్ఠల రాంబాబు శర్మ ఆధ్వర్యంలో వేదోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు పిళ్లా కృష్ణమూర్తి పాత్రుడు, సభ్యులు పిళ్లా అప్పన్న, ఎం. గణపతిరావు, పిళ్లా సూరిబాబు, దాట్ల కృష్ణంరాజుతో పాటు స్థానిక ప్రముఖులు, మహిళలు, యువకులు, భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. భక్తుల రాకతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ఆషాఢ మాసం సందర్భంగా ప్రతి ఆదివారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామని తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలు పొందాలని ఆకాంక్షించారు.

# 9న కేజే పురం శ్రీ మోదకొండమ్మ వారి వార్షిక మహోత్సవాలు

**వి. మాడుగుల , ఆగస్టు. 02 ( మనం న్యూస్ ) :** అనకాపల్లి జిల్లా మాడుగుల మండలం కస్పా జగన్నాథ పురం (కేజే పురం) గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ మోదకొండమ్మ అమ్మవారి వార్షిక మహోత్సవాలను ఆగస్టు 9న అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని గ్రామాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడంతో పాటు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. మహోత్సవాల్లో భాగంగా ఆగస్టు 8న రాత్రి అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక భజన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఆగస్టు 9న ఉదయం అమ్మవారికి విశేష అభిషేకాలు, అలంకరణలు, ప్రత్యేక పూజలు జరుగుతాయి. అనంతరం గ్రామంలో భక్తులను, యువతను అలరించేందుకు డాన్స్ బేబీ డాన్స్, బాడీ బిల్డింగ్ షోలతో పాటు 'రేలా రే రేలా' జానపద ప్రదర్శనలు, ఐదు భారీ నేలవేషాలు విశేషంగా ఆకట్టుకోనున్నాయి. వీటితో పాటు గ్రామీణ క్రీడలైన ఎద్దుల పరుగు పోటీలు, బ్యాడ్మింటన్, క్రికెట్ టోర్నమెంట్లు, సంప్రదాయ వినోద కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేశారు. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి ఆలయ కమిటీ ద్వారా ఆకర్షణీయమైన నగదు బహుమతులు అందజేయనున్నారు. ఈ వార్షిక మహోత్సవాలకు వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో ఆలయ కమిటీ పగడ్బందీ ఏర్పాట్లు చేస్తోంది. తాగునీటి సరఫరా, విశాలమైన వాహన పార్కింగ్, నిరంతర విద్యుత్ సౌకర్యం మరియు పోలీసు భద్రతా చర్యలను ఇప్పటికే పూర్తి చేస్తున్నారు. అమ్మవారి కృపాకటాక్షాలు పొందడానికి భక్తులందరూ అధిక సంఖ్యలో హాజరై ఈ ఉత్సవాలను జయప్రదం చేయాలని ఆలయ నిర్వాహకులు మరియు గ్రామస్తులు కోరుతున్నారు.



# వర్షాలు లేక రైతులు ఇక్కట్లు



**లావేరు , ఆగస్టు. 02 ( మనం న్యూస్ ) :** ఆగస్టు నెల వచ్చిన సరే వర్షాలు లేవు దీంతో రైతులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు గతంలో సుమారు 60 రోజులు నుంచి కూడా వర్షాలు లేవు వేసిన పత్తి పంటలు దెబ్బతిన్నాయి అదేవిధంగా పొలంలో ఆకుపోతుల కూడా ఎండి పోవడంతో రైతులు ఆందోళనలో పడ్డారు వేసిన జొన్న పంట పత్తి పంట మండలంలో సుమారుగా 5000 హెక్టార్ల పైబడి పంట సాగు చేశారు ఈ పంటలన్నీ ఎండిపోవడంతో లబోదిబో అంటున్నారు ప్రభుత్వం నష్టపోయిన పంటలను దృష్టిలో పెట్టుకొని నష్టపరిహారం ప్రభుత్వం చెల్లిస్తే గాని రైతులకు కొంత సేయూతనిచ్చినట్టు అవుతుందని చెప్పారు ఏది ఏమైనప్పటికీ ఈ సంవత్సరం కరువు మండలంగా ప్రకటించాలని రైతులు ముక్తకంఠంతో ఏకీభవించి చెప్పారు

# అవయవదాత కుటుంబానికి ఔట్ సోర్సింగ్ జాబ్

## వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్



**ఏ యూ క్యాంపస్ (విశాఖ తూర్పు ) , ఆగస్టు. 02 ( మనం న్యూస్ ) :** ఆంధ్ర యూనివర్సిటీ కన్వెన్షన్ హాల్లో జరిగిన అవయవ దాన దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆరోగ్యశాఖ మంత్రి కే సత్య కుమార్ యాదవ్  మనం గత కొన్నేళ్లుగా చేస్తున్న ప్రతిపాదన మేరకు అవయవదాత కుటుంబానికి ఔట్సోర్సింగ్ విధానంలో ఉద్యోగం ఇవ్వటానికి సూత్రప్రాయంగా వారు అంగీకరించడం జరిగింది.. వారి ఉపన్యాసంలో కూడా ఈ విషయాన్ని ప్రస్తావించారు. సానుకూలంగా స్పందించటం గొప్ప శుభ పరిణామం. ఈ విధంగా ఎనిమిది మందికి ప్రాణదానం చేసి అమరుడైన అవయవదాత కుటుంబాన్ని ఆదుకోవటానికి ప్రభుత్వం ముందుకు రావడం ఈ ఉద్యమం మరింతగా సమాజంలో విస్తరించడానికి ,ప్రజలు ఆదరించటానికి అవకాశం ఏర్పడుతుంది.

# ఆత్మీయతకు చిరునామా స్నేహబంధం : పులిపాటి అనిల్ కుమార్



**ఆనందపురం , ఆగస్టు. 02 ( మనం న్యూస్ ) :** ప్రేమకు అనేక రూపాలు ఉన్నప్పటికీ స్నేహం అత్యంత పవిత్రమైన అనుబంధమని, స్నేహభక్తి అందరికీ గౌరవంగా నిలుస్తుందని ఏపీఎస్పీ 6వ బెటాలియన్ కమాండెంట్ (ఎస్పీ) పులిపాటి అనిల్‌కుమార్ అన్నారు. స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం ఆయన నివాసంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో స్నేహితుల అభినందనలు స్వీకరించిన అనంతరం మాట్లాడారు. స్నేహం అనేది కేవలం పరిచయాలకు పరిమితమైన బంధం కాదని, పరస్పర విశ్వాసం, ఆత్మీయత, ఆదరణ, త్యాగం, నిస్వార్థ భావనల సమ్మేళనమని పేర్కొన్నారు. జీవిత ప్రయాణంలో సుఖదుఃఖాలను పంచుకుంటూ మనిషికి ధైర్యాన్ని, భరోసాను అందించేది నిజమైన స్నేహమేనన్నారు. సమాజంలో మానవీయ విలువలు, పరస్పర గౌరవం, సహకార స్ఫూర్తి పెంపొందించడంలో స్నేహబంధాలు కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. దేశ భద్రత కోసం అహర్నిశలు కృషి చేస్తున్న వీర సైనికుల సేవలు అమూల్యమైనవని పులిపాటి అనిల్‌కుమార్ కొనియాడారు. కుటుంబాలకు దూరంగా ఉంటూ సరిహద్దుల్లో విధులు నిర్వర్తిస్తున్న జవాన్ల త్యాగాలు ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకమని అన్నారు. దేశ రక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధి నిర్వహణలో నిమగ్నమయ్యే సైనికులకు తాను నిత్యం వందనాలు అర్పిస్తానని పేర్కొన్నారు. దేశభక్తి, కర్తవ్యనిర్వహణ, సేవాభావం వంటి విలువలను యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఉప్పాడ అప్పారావు ఆధ్వర్యంలో ఉడికల రాజు, మల్లేటి మహేశ్వరవర్మ, ఎర్రంశెట్టి శ్రీధర్, హరిప్రసాద్ తదితరులు కలిసి ఎస్పీ పులిపాటి అనిల్‌కుమార్‌ను పూలమాలలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఉప్పాడ అప్పారావు మాట్లాడుతూ ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో భద్రతా దళాలు, పోలీసు సిబ్బంది అందిస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తున్న అధికారులను గౌరవించడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. స్నేహబంధాలు కాలగమనంలో చెరిగిపోని మధురస్మృతులుగా నిలుస్తాయని, పరస్పర ప్రేమాభిమానాలు, ఆత్మీయత, మానవీయ విలువలతో కూడిన అనుబంధాలే సమాజాన్ని మరింత సుస్థిరంగా నిలబెడతాయని అభిప్రాయపడ్డారు. స్నేహం మనుషులను కలిపే శక్తిగా నిలవడంతో పాటు సామరస్యం, సహృదయత, సేవా దృక్పథాలను పెంపొందిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న స్నేహితులు పూలమాలలు మార్చుకుని స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఫ్రెండ్షిప్ డే సందర్భంగా మేఘాద్రిగెడ్డ రిజర్వాయర్ వద్ద పెందుర్తి పోలీసుల ప్రత్యేక పెట్రోలింగ్

## ప్రమాదాల నివారణకు అవగాహన



**పెందుర్తి , ఆగస్టు. 02 ( మనం న్యూస్ ) :** ఆదివారం ఫ్రెండ్షిప్ డే సందర్భంగా మేఘాద్రిగెడ్డ రిజర్వాయర్ డ్యామ్ వద్దకు పలువురు యువతీ యువకులు, సందర్శకులు ఈత కొట్టేందుకు, నీటిలోకి దిగేందుకు మరియు ఫోటోలు, సెల్ఫీలు తీసుకునేందుకు వచ్చే అవకాశమున్నందున, వారి భద్రతను దృష్టిలో ఉంచుకుని పెందుర్తి ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీ కె.వి. సతీష్ కుమార్ గారి ఆదేశాల మేరకు ప్రత్యేక పెట్రోలింగ్ ఏర్పాటు చేయబడింది. పెందుర్తి పోలీస్ స్టేషన్ సిబ్బంది మేఘాద్రిగెడ్డ రిజర్వాయర్ డ్యామ్ పరిసర ప్రాంతాల్లో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ, అక్కడకు వచ్చిన సందర్శకులకు నీటిలోకి దిగడం, లోతైన ప్రాంతాలకు వెళ్లడం, నీటి అంచుల వద్ద నిలబడి ఫోటోలు లేదా సెల్ఫీలు తీసుకోవడం అత్యంత ప్రమాదకరమని వివరించారు. అనంతరం, నీటిలోకి దిగిన వారిని సురక్షితంగా బయటకు తీసుకువచ్చి, ఎటువంటి ప్రమాదాలకు గురికాకుండా అక్కడి నుంచి వెళ్లేలా చర్యలు చేపట్టారు. నీటి లోతు, జారుడు ప్రదేశాలు మరియు అకస్మాత్తుగా ఏర్పడే ప్రమాదకర పరిస్థితుల గురించి సందర్శకులకు స్నేహపూర్వకంగా అవగాహన కల్పించారు. ప్రజల ప్రాణ భద్రతే ప్రధాన లక్ష్యంగా పెందుర్తి పోలీసులు చేపట్టిన ఈ ముందస్తు చర్యలను అక్కడున్న పెద్దలు, స్థానికులు మరియు చుట్టుపక్కల ప్రజలు అభినందించారు. ప్రజల భద్రత కోసం పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉండి, బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తున్నారని వారు ప్రశంసించారు. మేఘాద్రిగెడ్డ రిజర్వాయర్ డ్యామ్ వద్ద ఎవరూ నీటిలోకి దిగవద్దని, ప్రమాదకర ప్రాంతాల్లో ఫోటోలు లేదా సెల్ఫీలు తీసుకోవద్దని, పోలీసుల సూచనలను పాటించి తమ ప్రాణ భద్రతకు సహకరించాలని పోలీసులు కోరుతున్నారు.

# క్రీడల్లో సత్తా చాటిన విజ్ఞాన విహార విద్యార్థులు



**ఆనందపురం , ఆగస్టు. 02 ( మనం న్యూస్ ) :** విద్యా భారతి ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలువిద్య (ఆర్చరీ), మల్లకంబ పోటీల్లో గుడిలోవ విజ్ఞాన విహార పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. వివిధ వయోవిభాగాల్లో జరిగిన పోటీల్లో అద్భుత నైపుణ్యాన్ని ప్రదర్శించి విజేతలుగా నిలవడంతో పాఠశాలకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారు. పోటీలకు విశ్రాంత ఉప కలెక్టర్, రాష్ట్రీయ సేవా సమితి ప్రతినిధి పి. రామకృష్ణమూర్తి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యా భారతి ఆంధ్రప్రదేశ్ కార్యకారిణి సభ్యుడు కేశవ ప్రసాద్ విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామకృష్ణమూర్తి మాట్లాడుతూ మల్లకంబం, విలువిద్య వంటి క్రీడలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని అన్నారు. యువతలో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో ఇటువంటి సాంప్రదాయ క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. సంప్రదాయ క్రీడలను ప్రోత్సహించేందుకు విద్యా భారతి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. 14, 17, 19 సంవత్సరాల వయోవిభాగాల్లో జరిగిన పోటీల్లో విజ్ఞాన విహార పాఠశాల విద్యార్థులు బాలబాలికల విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి పతకాలు సాధించారు. వారి ప్రదర్శనకు న్యాయనిర్ణేతలు, ప్రేక్షకుల నుంచి ప్రశంసలు లభించాయి. ఈ విజయంతో వారు విద్యా భారతి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు ఎంపికై రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రాతినిధ్యం వహించే అవకాశం దక్కించుకున్నారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారులను విజ్ఞాన విహార పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది అభినందించారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# మెడ్డీ హాస్పిటల్స్‌లో మోకాలి మార్పిడి శస్త్రచికిత్స వ్యవస్థ ప్రారంభం



**విశాఖపట్నం , ఆగస్టు. 02 ( మనం న్యూస్ ) :** అరిలోవలోని మెడ్డీ హాస్పిటల్స్‌లో అత్యాధునిక మిస్సో రోబోటిక్ సర్జరీ సిస్టమ్‌ను ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రారంభించగా సౌత్,నార్త్ ఎమ్మెల్యేలు విష్ణు కుమార్ రాజు , వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన ఏఐ ఆధారిత మిస్సో రోబోటిక్ సర్జరీ సిస్టమ్ ద్వారా కీళ్ల మార్పిడి, ముఖ్యంగా మోకాలి మార్పిడి శస్త్రచికిత్సల్లో అధిక ఖచ్చితత్వం సాధ్యమవుతుందని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. అధునాతన ఆప్టికల్ ట్రాకింగ్, ఆరు-యాక్సిస్ రోబోటిక్ ఆర్మ్‌తో కూడిన ఈ సాంకేతికత ద్వారా ప్రతి రోగికి అనుగుణంగా శస్త్రచికిత్సను ప్రణాళిక చేయడంతో పాటు సబ్-మిల్లీమీటర్ స్థాయి కచ్చితత్వంతో ప్రక్రియ నిర్వహించవచ్చని పేర్కొన్నారు. ఈ సాంకేతికతతో కీళ్ల అమరికలో అధిక ఖచ్చితత్వం, చిన్న కోతలు, తక్కువ కణజాల నష్టం, సమస్యల ప్రమాదం తగ్గడం, శస్త్రచికిత్స అనంతరం వేగంగా కోలుకోవడం వంటి ప్రయోజనాలు లభిస్తాయని తెలిపారు. అధునాతన రోబోటిక్ శస్త్రచికిత్స సాంకేతికతను ప్రజలకు మరింత అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో, మిస్సో సాంకేతికత వినియోగానికి అదనపు ఖర్చు లేకుండా 100 రోబోటిక్-సహాయక శస్త్రచికిత్సలు నిర్వహించనున్నట్లు మెడ్డీ హాస్పిటల్స్ ప్రకటించింది. ఈ సందర్భంగా ఆసుపత్రి వ్యవస్థాపకురాలు, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బి. సిరీష రాణి మాట్లాడుతూ, విశాఖపట్నం మరియు పరిసర ప్రాంతాల ప్రజలకు ప్రపంచ స్థాయి వైద్య సాంకేతికతను అందుబాటులోకి తీసుకురావడమే తమ లక్ష్యమని తెలిపారు. కీళ్ల మార్పిడి శస్త్రచికిత్సల్లో ఖచ్చితత్వం అత్యంత కీలకమని, రియల్-టైమ్ ప్లానింగ్ మరియు సబ్-మిల్లీమీటర్ కచ్చితత్వంతో ప్రతి రోగి శరీర నిర్మాణానికి అనుగుణంగా ఇంప్లాంట్ అమరిక సాధ్యమవుతుందని కీళ్ల మార్పిడి సర్జన్ డాక్టర్ బీవీఆర్ఎన్ వర్మ తెలిపారు. దీని ద్వారా వేగవంతమైన కోలుకోవడం, మెరుగైన ఫలితాలు సాధించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.



### మన స్నేహం వృక్షాలతో భూమితో

# ప్రకృతి వనరులను కాపాడుకుందాం, భూమాతను పరిరక్షిద్దాం



- తాటి వనాలను పెంచుదాం, తాటితోపులను కాపాడుకుందాం
- ఆగస్టు 28 వరకు వృక్షాబంధన దినోత్సవాలే
- జె వి రత్నం, వ్యవస్థాపక కార్యదర్శి, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ

**విశాఖపట్నం , ఆగస్టు. 02 ( మనం న్యూస్ ) :** మన స్నేహం వృక్షాలతో భూమితో అని గ్రీన్ క్లైమేట్ టీమ్ ఎన్జీవో వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం పేర్కొన్నారు. విశాఖ నగరంలో తెలుగు తల్లి ఫ్లైఓవర్ పక్కన రైల్వే గెస్ట్ హౌస్ దగ్గర ఉన్న 150 సంవత్సరాల మర్రిమానుకు విత్తనాల రాఖీలను కట్టి ప్రపంచ స్నేహితుల దినోత్సవాన్ని వినూత్నంగా నిర్వహించారు. వనమాలి, సిటిజి, ఐ ఐ ఏ ఎం, యాక్షన్ ఎయిడ్, రోటరీ కపుల్స్ తదితర సంస్థలతో కలిసి ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రత్నం మాట్లాడుతూ ఈరోజు నుంచి ఆగస్టు 28 వరకు వృక్షాబంధన దినోత్సవాలు నిర్వహించాలని కోరుతూ, తాము విత్తనాల రాఖీలు తయారు చేయడం, రక్షాబంధన కార్యక్రమాలు నిర్వహించడం, తాటి పండ్లతో తాటి వనాల పెంచేందుకు కృషి చేస్తామన్నారు. గత ఏడాది రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు విత్తనాల రాఖీ లను ప్రోత్సహిస్తామన్నారని రత్నం వివరించారు. వనమాలి సిటిజి అడ్మిన్ మళ్ళ సరిత మాట్లాడుతూ ప్రకృతి వనరులను కాపాడుకుందాం, భూమాతను పరిరక్షిద్దాం అని అన్నారు. వందల సంవత్సరాల క్రిందట బిష్ణోయి తెగ చెట్లకు పవిత్ర దారాలు కట్టే కాపాడారన్నారు. వందల ఏళ్ల నాటి చెట్లను కాపాడటానికి మహిళలు ఎందరో బలయ్యారు అని వివరించారు. అందుకే మనందరం చెట్లను కాపాడుకోవాలని, అడవులను పరిరక్షించాలని కోరారు. ఐఐఎం ప్రొఫెసర్ డాక్టర్ వరలక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న శీతోష్ణస్థితిని దృష్టిలోనికి తీసుకుని అడవులను కాపాడుకుందాం, తాటి వనాలను పెంచుదాం, తాటితోపులను కాపాడుకుందాం అని పిలుపునిచ్చారు. గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ ఈ రోజు నుంచి ఆగస్టు 28 వరకు నిర్వహించే వృక్షాబంధన్ దినోత్సవాలలో తమ విద్యార్థులనూ భాగస్వాములు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ కపుల్స్ ప్రతినిధులు శోభన ప్రకాష్ , యాక్షన్ ఎయిడ్ సంస్థ ప్రతినిధి ఐ కృష్ణ కుమారి, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ సమన్వయకర్త జె రాజేశ్వరి, పలువురు స్వచ్ఛంద సేవకులు పాల్గొన్నారు.

# చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలి

## నేర చరిత్ర కలిగిన రౌడీషీటర్లకు కౌన్సిలింగ్

**శ్రీకాకుళం , ఆగస్టు. 02 ( మనం న్యూస్ ) :** జిల్లాలో నేర చరిత్ర కలిగిన రౌడీషీటర్లకు జిల్లా పోలీసులు ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండి, నేర ప్రవృత్తికి స్వస్తి పలికి, సత్ప్రవర్తనతో జీవనం సాగించాలని సూచించారు. జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి, ఆదేశాల మేరకు ఆదివారం శ్రీకాకుళం ఒకటవ పట్టణం పోలీసు స్టేషన్ లో సీఐ పైడపు నాయుడు, ఎస్సై హరికృష్ణ తోపాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, పోలీసుల సూచనలు మరియు ఆదేశాలను ఉల్లంఘించి ఎవరైనా నేరాలకు పాల్పడితే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నేరాలు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, అనవసర ఘర్షణలు మరియు గొడవలకు దూరంగా ఉండాలని సూచించారు. చెడు వ్యసనాలను విడిచిపెట్టి, మంచి నడవడికతో సత్ప్రవర్తనతో మెలగాలని, ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొనరాదని




తెలిపారు. నేర చరిత్ర కలిగిన వ్యక్తులపై పోలీసుల నిఘా నిరంతరం కొనసాగుతుందని,ఎవరైనా ఎక్కడైనా గొడవలు లేదా ఇతర నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు



# మాంసం మరియు కూరగాయల దుకాణాలపై లీగల్ మెట్రాలజీ అధికారుల ఆకస్మిక దాడులు..8 కేసులు నమోదు



**విశాఖపట్నం , ఆగస్టు. 02 ( మనం న్యూస్ ) :** ఆదివారం లీగల్ మెట్రాలజీ అధికారులు పి. యం. పాలెం, కార్ షెడ్ జం. మరియు మధురవాడ పరిసరాలలో గల చేపలు మరియు మాంసం దుకాణాలపై ప్రత్యేక దాడులు నిర్వహించారు. ఈ దాడులలో వ్యాపారస్థులు వాడుతున్న కాటాలు అన్ని శాఖా వారి టెస్ట్ వెయిట్ పెట్టి తనిఖీలు చేశారు మరియు కాటాలలో మోసం లేదని గుర్తించారు, కానీ కొంతమంది వ్యాపారస్థులు ప్రభుత్వ ముద్రలు లేని కాటాలు వాడుతున్నట్లు గుర్తించి వారిపై



5 కేసులు నమోదు చేశారు. తర్వాత కూరగాయల వ్యాపారస్థులు వినియోగిస్తున్న కాటాలను కూడా క్షుణ్ణంగా పరిశీలించి సీలు లేని కాటాలు వాడుతున్నట్లు గుర్తించి వారిపై 3 కేసులు నమోదు చేశారు. ఇన్స్పెక్టర్ దామోదర నాయుడు మాట్లాడుతూ మొత్తం 8 కేసులు నమోదు చేసినట్లు తెలిపి, వ్యాపారస్థులందరూ వారు వినియోగించే తూనికలు లేదా కొలతలకు ప్రభుత్వం వారిచే సకాలంలో సీలు వేయించుకోవాలని, సీలు లేని కాటాలు వ్యాపార ప్రదేశంలో ఉంచరాదని హెచ్చరించారు. వ్యాపారస్థులు కాటాలు కొత్తగా ఎవరైనా కొన్నట్లయితే ప్రభుత్వ సీలు, రసీదు మరియు సర్టిఫికెట్ ఉన్నవో లేవో చూసుకుని మాత్రమే కొనాలని సూచించారు. ఎవరైనా తూకంలో గానీ కొలతలో గానీ మోసాలకు పాల్పడవద్దని ఒకవేళ పాల్పడితే చట్టపరమైన శిక్షలు వేస్తామని వ్యాపారస్థులకు తెలియజేసారు.

# పాయకరావుపేటలో ఘనంగా ఎస్సీ వర్గీకరణ “జడ్జిమెంట్ డే” వేడుకలు



**పాయకరావుపేట , ఆగస్టు. 02 ( మనం న్యూస్ ) :** ఎస్సీ వర్గీకరణకు సుప్రీం కోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చి ఏడాది పూర్తి అయిన సందర్భంగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) వ్యవస్థాపకులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శనివారం పాయకరావుపేటలో “జడ్జిమెంట్ డే” వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని రాజీవ్ నగర్ కాలనీలో ఈ వేడుకలు జరిగాయి. ఎమ్మార్పీఎస్ అనకాపల్లి జిల్లా ఇంచార్జి పోసపల్లి వెంకట్రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు అడ్వకేట్ బొడ్డపాటి రమేష్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు కేక్ కట్ చేశారు. కార్యకర్తలు, అభిమానులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇంచార్జి గంపల చిన రాజు, సీనియర్ నాయకులు దొక్కా అజయ్ బాబు, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ తుమ్మలపల్లి కుమార్, ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు కుందూరు కుమార్, సీనియర్ నాయకులు ఇందుగుపల్లి తాతబ్బాయి, మహిళలు, స్థానిక యువకులు పాల్గొన్నారు.

# మెడ్డీ హాస్పిటల్స్‌లో మోకాలి మార్పిడి శస్త్రచికిత్స వ్యవస్థ ప్రారంభం

**విశాఖపట్నం , ఆగస్టు. 02 ( మనం న్యూస్ ) :** అరిలోవలోని మెడ్డీ హాస్పిటల్స్‌లో అత్యాధునిక మిస్సో రోబోటిక్ సర్జరీ సిస్టమ్‌ను ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రారంభించగా సౌత్,నార్త్ ఎమ్మెల్యేలు విష్ణు కుమార్ రాజు , వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు.స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన ఏఐ ఆధారిత మిస్సో రోబోటిక్ సర్జరీ సిస్టమ్ ద్వారా కీళ్ల మార్పిడి, ముఖ్యంగా మోకాలి మార్పిడి శస్త్రచికిత్సల్లో అధిక ఖచ్చితత్వం సాధ్యమవుతుందని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. అధునాతన ఆప్టికల్ ట్రాకింగ్, ఆరు-యాక్సిస్ రోబోటిక్ ఆర్మ్‌తో కూడిన ఈ సాంకేతికత ద్వారా ప్రతి రోగికి అనుగుణంగా శస్త్రచికిత్సను ప్రణాళిక చేయడంతో పాటు సబ్-మిల్లీమీటర్ స్థాయి కచ్చితత్వంతో ప్రక్రియ నిర్వహించవచ్చని పేర్కొన్నారు.ఈ సాంకేతికతతో కీళ్ల అమరికలో అధిక ఖచ్చితత్వం, చిన్న కోతలు, తక్కువ కణజాల నష్టం, సమస్యల ప్రమాదం తగ్గడం, శస్త్రచికిత్స అనంతరం వేగంగా కోలుకోవడం వంటి ప్రయోజనాలు లభిస్తాయని తెలిపారు.అధునాతన రోబోటిక్ శస్త్రచికిత్స





సాంకేతికతను ప్రజలకు మరింత అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో, మిస్సో సాంకేతికత వినియోగానికి అదనపు ఖర్చు లేకుండా 100 రోబోటిక్-సహాయక శస్త్రచికిత్సలు నిర్వహించనున్నట్లు మెడ్డీ హాస్పిటల్స్ ప్రకటించింది. ఈ సందర్భంగా ఆసుపత్రి వ్యవస్థాపకురాలు, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బి. సిరీష రాణి మాట్లాడుతూ, విశాఖపట్నం మరియు పరిసర ప్రాంతాల ప్రజలకు ప్రపంచ స్థాయి వైద్య సాంకేతికతను అందుబాటులోకి తీసుకురావడమే తమ లక్ష్యమని తెలిపారు. కీళ్ల మార్పిడి శస్త్రచికిత్సల్లో ఖచ్చితత్వం అత్యంత కీలకమని, రియల్-టైమ్ ప్లానింగ్ మరియు సబ్-మిల్లీమీటర్ కచ్చితత్వంతో ప్రతి రోగి శరీర నిర్మాణానికి అనుగుణంగా ఇంప్లాంట్ అమరిక సాధ్యమవుతుందని కీళ్ల మార్పిడి సర్జన్ డాక్టర్ బీవీఆర్ఎన్ వర్మ తెలిపారు. దీని ద్వారా వేగవంతమైన కోలుకోవడం, మెరుగైన ఫలితాలు సాధించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

## గిరిజనచట్టాలు, హక్కులు పరిరక్షణకై గిరిజనులు అంత చైతన్యం కావాలి

- నిరసన ర్యాలీని జయప్రదం చేయండి
- సిపిఎం మండల కమిటీ సభ్యులు జీనబంధు పిలుపు



**ముంచంగి పుట్టు , ఆగస్టు. 02 ( మనం న్యూస్ ) :** అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచింగి పుట్టు మండలం లోని కరిముక్కి పుట్టు గ్రామపంచాయతీ పరిధిలో గేదలబంద,గిద్దులమామిడి, రాకసరాయి, మొక్క పుట్టు, దూళిపుట్టు, నందిమెట్ట, వెచ్చంగి, దాసరి పుట్టు,తంగుల గ్రామల ప్రజలకు సోమవారం ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో జీవో నెంబర్ 3 పునరుద్ధరణ ,1/70 చట్టం పటిష్టంగా అమలు కొరకు ఆగస్టు 3 సోమవారం నాడు నిర్వహించే నిరసన ర్యాలీ కార్యక్రమ విజయవంతం చేయాలని చైతన్య పరుస్తూ భారీ ఎత్తున ఆదివాసులు పాల్గొని విజయవంతం చేయాలని సిపిఎం మండల కమిటీ సభ్యుడు గల్లెల జీనబంధు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కమిటీ సభ్యుడు గల్లెల జీనబంధు మాట్లాడుతూ ఆదివాసి గిరిజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ముంచింగి పుట్టు మండల కేంద్రంలోని జడ్పీ గెస్ట్ హౌస్ వద్ద ప్రజలంత సంఘీటితమై అక్కడినుండి నాలుగు రోడ్ల కూడలి మీదుగా రెవిన్యూ శాఖ ,మండల అభివృద్ధి శాఖ కార్యాలయల ప్రాంగణాలలో నిరసన ర్యాలీలు తెలుపుతూ నాలుగు రోడ్ల కూడలి వద్ద సభ నిర్వహిస్తున్న అని ప్రజలకు అవగాహన పరచారు. ప్రజలు స్వచ్ఛందంగా నిరసన ర్యాలీ కార్యక్రమంలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆదివాసి గిరిజన మండల అధ్యక్షుడు ఎం ఎం శ్రీను మండలంలోని కించాయి పుట్టు, వరకు గుమ్మి, దారాపల్లి, మినుములు పుట్టు, రాములు, గ్రామ ప్రజలకు సమావేశాలు ఏర్పాటు చేసి నేడు నిర్వహించే నిరసన ర్యాలీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజలకు చైతన్యపరిచారు. ఆదివాసి గిరిజన సంఘం మండల కార్యదర్శి కొర్ర నరసయ్య బంగారు మెట్ట పంచాయతీ పరిధిలోని మాల గుమ్మి, కుజ్జబంగి, బాదిపుట్టు, మెట్టబాది పుట్టు గ్రామ ప్రజలకు నిరసన ర్యాలీ కార్యక్రమాన్ని రావాలని అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

### దింసా నృత్యానికి గిన్నిస్ ముద్ర..గిరిజన విద్యార్థులు, ఉపాధ్యాయుల కృషికి

# రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రశంసలు

### రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠను ప్రపంచ వేదికపై నిలబెట్టారు

**నిమ్మాడ , ఆగస్టు. 02 ( మనం న్యూస్ ) :** భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి శనివారం విచ్చేసిన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారికి స్వాగతం పలికేందుకు 13 వేల మంది గిరిజన విద్యార్థినులు ప్రదర్శించిన అద్భుతమైన దింసా నృత్యం ప్రపంచ దృష్టిని ఆకర్షించి, గిన్నిస్ వరల్డ్ రికార్డులో చోటు సంపాదించడం ప్రతి తెలుగువారికీ, ముఖ్యంగా గిరిజన సమాజానికీ గర్వకారణమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. గిన్నిస్ రికార్డు సాధించిన సందర్భంగా గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయులు నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో ఆదివారం మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారిని సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి వారిని హృదయపూర్వకంగా అభినందిస్తూ, ఈ అరుదైన విజయాన్ని సాధించిన ప్రతి గిరిజన విద్యార్థికి, ఉపాధ్యాయులకు, నిర్వాహకులకు ప్రత్యేక శుభాకాంక్షలుతెలిపారు. గిరిజనుల గొప్ప సాంస్కృతిక వారసత్వమైన దింసా నృత్యాన్ని ప్రపంచ వేదికపై నిలబెట్టి, గిరిజన సంస్కృతి వైభవాన్ని అంతర్జాతీయ స్థాయిలో చాటిన ఈ ఘనత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని మంత్రి పేర్కొన్నారు. గిరిజన విద్యార్థులు గిన్నిస్ రికార్డు సాధించి రాష్ట్ర ప్రభు



త్వానికి, రాష్ట్రానికి గొప్ప పేరు తీసుకొచ్చారని, రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠను ప్రపంచ వేదికపై నిలబెట్టారని వారందరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు.క్రమశిక్షణ, ఐకమత్యం, పట్టుదలతో వేలాది మంది విద్యార్థులు ఒకే వేదికపై అద్భుత ప్రదర్శన ఇవ్వడం అసాధారణ విజయమని కొనియాడారు. ఈ గిన్నిస్ రికార్డు భావితరాలకు స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు. గిరిజన విద్యార్థుల ప్రతిభకు, వారిని తీర్చిదిద్దిన ఉపాధ్యాయుల అంకితభావానికి మంత్రి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయులు మాట్లాడుతూ, ఈ బృహత్తర కార్యక్రమం విజయవంతం కావడంలో రాష్ట్ర ప్రభుత్వం అందించిన సహకారం, ప్రోత్సాహం మరువలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సి. జయరాం, గా. నారాయణరావు, పి. తిరుపతిరావు, ధర్మారావు, ఎ. పద్మారావు, ప్రతినిధి టి. కామేశ్వరరావు, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం వై. సుజాత పాల్గొన్నారు.

## సి బి యస్ ఇ సౌత్ జోన్ యోగా పోటీల నందు ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన శ్రీ ప్రకాష్ విద్యార్థులు



**పాయకరావుపేట , ఆగస్టు. 02 ( మనం న్యూస్ ) :** చేగూరు, నందిగామ మండలం, రంగ్రారెడ్డి జిల్లా, తెలంగాణా నందు జులై 24 నుండి 31 వరకు జరిగిన జదీరూజు సౌత్ జోన్ యోగా పోటీల నందు శ్రీ ప్రకాష్ విద్యార్థులు అండర్ -17 బాలుర విభాగం నందు బంగారు పతకాలు, వ్యక్తిగత యోగా విభాగం లో కాంస్య పతకం, నృత్య యోగా విభాగంలో రజత పతకాలు సాధించి బి.దేవాన్ష నాయుడు,పి. సోహన్ శ్రీ , కె.వెంకట్, సిహెచ్. జయదీప్, సిహెచ్.రక్షిత్ సెప్టెంబర్ 25 నుండి 28 వరకు కర్నాల్, హరియాణా నందు జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అండర్-14 బాలుర గ్రూప్ యోగా విభాగం నందు కాంస్య పతకాలు సాధించి తమ ప్రతిభను చాటారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను విద్యా సంస్థల అధినేత సిహెచ్.వి.కె.నరసింహారావు, సంయుక్త కార్యదర్శి సిహెచ్. విజయ్ ప్రకాష్, సీనియర్ ప్రిన్సిపాల్ ఎం.వి.వి ఎస్. మూర్తి, ప్రిన్సిపాల్ రవి కుమ్మమూరు, యోగా గురువులు దాడి సురేష్, ఎం. జయంతి, విద్యార్థులు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించి జాతీయ స్థాయి పోటీలలో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.

## గాలి గోపుర నిర్మాణానికి రూ.1 లక్ష విరాళం అందించిన మేడిశెట్టి కుటుంబం



**వి. మాడుగుల , ఆగస్టు. 02 ( మనం న్యూస్ ) :** అనకాపల్లి జిల్లా వి. మాడుగుల మండలం ఎం. కోడూరు గ్రామంలోని శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఉపదేవాలయ గాలి గోపుర నిర్మాణానికి భారీ విరాళం లభించింది. ?ఎం. కోడూరు గ్రామానికి చెందిన, ప్రస్తుతం కాశీపురంలో నివాసముంటున్న మేడిశెట్టి జగన్నాథం--వెంకటరత్నం కుటుంబ సభ్యులు, మణికంఠ--శ్రీకన్య దంపతులు రూ. 1,00,000 (లక్ష రూపాయలు) విరాళాన్ని అందజేశారు. శనివారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గొల్లవిల్లి సంజీవరావుకు దాతలు ఈ నగదును భక్తిశ్రద్ధలతో స్వయంగా అందజేశారు.

ఈ సందర్భంగా దాతలు మణికంఠ--శ్రీకన్య దంపతులను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించి, వారి ఉదారతను కొనియాడారు. ఆలయాభివృద్ధికి భక్తులు అందిస్తున్న ఇటువంటి ప్రోత్సాహం, సహకారం ఎంతో ఆదర్శనీయమని కమిటీ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, గ్రామ పెద్దలు, స్థానిక భక్తులు మరియు గ్రామస్థులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా అమరపిని మెమోరియల్ కరాటే పోటీలు

**గాజువాక , ఆగస్టు. 02 ( మనం న్యూస్ ) :** పిల్లల్లో ఆత్మస్థైర్యం నింపేందుకు కరాటే ఎంతో అవసరం అని బీజేపీ రాష్ట్ర మీడియా పెనలిస్ట్, గాజువాక బీజేపీ కన్వీనర్ కర్ణంరెడ్డి నర్సింగరావు, సౌత్ ఏసీపీ శ్రీనివాసరావు, గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవాన్ రెడ్డి అన్నారు. ఈ మేరకు గాజువాక రాజీవ్ క్రీడా ప్రాంగణం లో అమరపిణి శ్రీనివాసరావు మెమోరియల్ 4వ జాతీయ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమనికి బీజేపీ రాష్ట్ర మీడియా పెనలిస్ట్,గాజువాక బీజేపీ కన్వీనర్ కర్ణంరెడ్డి నర్సింగరావు,సౌత్ ఏసీపీ శ్రీనివాసరావు, గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవాన్ రెడ్డి ముఖ్య అధితి గా విచ్చేసి కీర్తిశేషులు అమరపిణి శ్రీనివాసరావుకి విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.అమరపిని యాన్సియంట్ షోటోకాన్ కరాటే అసోసియేషన్ నేషనల్ చీఫ్ అమరపిణి నరేంద్ర (నాని) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో పాటు తమిళనాడు, కేరళ, కర్ణాటక, ఒరిస్సా చత్తీస్గడ్ తదితర రాష్ట్రాల నుండి సుమారు 1000 మంది కరాటే క్రీడాకారులు పాల్గొన్నరన్నారు. పిల్లల్లో క్రీడా స్ఫూర్తి ని నింపేందుకు ఇటువంటి క్రీడలు ఎంతో అవసరం అని జాతీయ, అంతర్జాతీయ స్థాయి లో రానించి రాష్ట్రానికి, వారు పుట్టిన ప్రాంతానికి మంచి పేరు ప్రఖ్యతలు తీసుకురావాలని కోరారు . ఈ పోటీల్లో మొదటి విజేత గా ఆంధ్ర స్పోటోఖాన్ జట్టు, రెండో విజేత గా మైరా సోటో ఖాన్ వెస్ట్ బెంగాల్ జట్టు, మూడో విజేత గా జానకి రామ్ ఒరిస్సా జట్టు గెలిపొందాయాన్నారు.గెలిపొందిన జట్లు కు ముఖ్య అధితులు చేతులు మీదుగా ట్రోపి లు సర్టిఫికెట్స్ అందచేశారు.ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు,మూల గిరిబాబు, నాగిశెట్టి శ్రీను,మద్దాలా అప్పారావు, రాపెటి సునీల్,అమరాపిని వెంకటరావు ఆనంద్ జనార్దన్ రెడ్డి కరాటే మాస్టర్లు ఆర్గనైజషన్ ప్రతినిధులు పాల్గొన్నారు





# అశేష భక్తజన సందోహం మధ్య సింహాద్రి అప్పన్న దర్శనం

### భక్తుల సౌకర్యాలపై ఉదయం నుంచే ప్రత్యేక పర్యవేక్షణ చేసిన ఈఓ

**సింహాచలం , ఆగస్టు. 02 ( మనం న్యూస్ ) :** దక్షిణ భారత ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన సింహాచల శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో శనివారం భక్తుల రద్దీ అధికంగా నెలకొంది. వేలాదిమంది భక్తులు సింహాద్రి అప్పన్నను ప్రశాంతంగా దర్శించుకున్నారు. దేవస్థానం చేపట్టిన పకడ్బందీ ఏర్పాట్లతో దర్శన కార్యక్రమం ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా సాగింది.ఆలయ కార్యనిర్వహణాధికారి జల్లేపల్లి వెంకట్రావు ఉదయం నుంచే ఆలయ ప్రాంగణం, క్యూ లైన్లు, బస్టాండ్, నిత్య అన్నప్రసాద కేంద్రం తదితర ప్రాంతాలను అధికారులతో కలిసి పరిశీలించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.వృద్ధులు, దివ్యాంగుల కోసం బస్టాండ్ వద్ద నుంచే బ్యాటరీ కార్లను అందుబాటులో ఉంచారు. క్యూ లైన్లలో వేచి ఉన్న భక్తులకు వాలంటీర్ల ద్వారా తాగునీరు, పాలు, మజ్జిగ పంపిణీ చేశారు. అత్యవసర పరిస్థితుల కోసం వైద్య సిబ్బందిని కూడా సిద్ధంగా ఉంచారు.ఈఓ జల్లేపల్లి వెంకట్రావు స్వయంగా భక్తులతో మాట్లాడి దర్శనం, నిత్య అన్నప్రసాదం, తాగునీరు, పారిశుద్ధ్యం తదితర సౌకర్యాలపై ఆరా తీశారు. దేవస్థానం కల్పించిన ఏర్పాట్లపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఈఓ మాట్లాడుతూ, "సింహాద్రి అప్పన్నను దర్శించుకునే ప్రతి భక్తుడికి ప్రశాంతమైన, సంతృప్తికరమైన దర్శనం కల్పించడమే దేవస్థానం లక్ష్యం. అధికారులు, ఉద్యోగులు, వాలంటీర్ల సమిష్టి కృషితో భక్తులకు మెరుగైన సేవలు అందిస్తున్నాం" అని తెలిపారు.





# నేడు నిర్వహించే నిరసన ర్యాలీ జయప్రదం చేయండి

## ఆదివాసి గిరిజన మహిళా సంఘం ఐద్వా సంపూర్ణ మద్దతు




**ముంచంగి పుట్టు , ఆగస్టు. 02 ( మనం న్యూస్ ) :** అల్లూరి జిల్లా ముంచింగిపుట్టు మండలం కేంద్రంలో సోమవారం ఆదివాసి గిరిజన సంఘం మండల అధ్యక్షుడు ఎం ఎం శ్రీను, కార్యదర్శి కొర్ర నరసయ్య ల ఆధ్వర్యంలో నిర్వహించే నిరసన ర్యాలీ కార్యక్రమాన్ని ఆదివాసి గిరిజన ప్రధానికం అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిస్తూ నిరసన ర్యాలీ కు ఆదివాసి గిరిజన మహిళ సంఘం ఐద్వా అధ్యక్ష కార్యదర్శులు ఎస్ ఈశ్వరి, విజయ లు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి ఆదివాసి గిరిజన సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఈశ్వరి విజయ లు మాట్లాడుతూ ఆదివాసి గిరిజన ప్రాంత గిరిజనులకు వెన్నుముక లాంటి1/70 చట్టం పటిష్టంగా అమలయ్యే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ చేవడుతున్న నిరసన ర్యాలీకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామన్నారు. ఈ నిరసన ర్యాలీకి మండల ప్రజానీకం స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సుమారు 17000 మంది గిరిజనేతరులు సుప్రీంకోర్టులో 1/70 చట్టం ఎత్తివేయాలని పెట్టిన పిటిషన్ కొట్టివేసి గిరిజన ప్రాంతంలోని భూములను గిరిజనులకు నూరు శాతం హక్కు కల్పించే విధంగా 1/70 చట్టం పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.

గిరిజన ప్రాంతంలోని ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాలు నూరు శాతం గిరిజన యువతకే చెందే విధంగా జీవో నెంబర్ మూడుకు ప్రత్యామ్నయం జీవో తక్షణమే ప్రకటించాలని, రాబోయే డీఎస్సీ కు గిరిజన ప్రాంతంలోని యువతకు నూరు శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ప్రత్యాన్వాయ జీవో ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల హామీల ప్రచారంలో అరకు వ్యాలీ బహిరంగ సభలో చేసిన వాగ్దానం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# ఉత్తమ సేవ అవార్డుకు గౌరీ పీఏసీఎస్ ఎంపిక



**కొత్తూరు , ఆగస్టు. 02 ( మనం న్యూస్ ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ అనుబంధంతో నిర్వహిస్తున్న గౌరీ పీఏసీఎస్ 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఉత్తమ సేవలకు గాను బెస్ట్ పెర్ఫార్మింగ్ అవార్డుకు ఆప్కాబ్ గత నెల 31న ఎంపిక చేసినట్టు గౌరీ పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి కర్రి మహాలక్ష్మినాయుడు తెలిపారు.

ఈ విషయాన్ని ఆదివారం జనసేన పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణకు తెలియజేయగా పర్సన్ ఇన్‌చార్జితో పాటు బ్యాంకు పాలకవర్గ సభ్యులు కాండ్రేగుల లోకేశ్వరరావు, యల్లపు శ్రీనులను ఎమ్మెల్యే అభినందించారు.

కో-ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్ 63వ ఫౌండేషన్ వేడుకలను పురస్కరించుకొని ఈ అవార్డును ఈ నెల 4న విజయవాడ గవర్నర్‌పేటలో ఉన్న మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో అందజేయనున్నారని తెలిపారు. పర్సన్ ఇన్‌చార్జి మహాలక్ష్మినాయుడును ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో నూకాంబిక దేవస్థానం చైర్మన్ పీలా నాగశ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# పశు సంపద వృద్ధిపై ప్రత్యేక దృష్టి



**నర్సీపట్నం , ఆగస్టు. 02 ( మనం న్యూస్ ) :** జిల్లాలో పశు సంపద వృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఎల్‌నినో వంటి విపత్కర కరువు పరిస్థితుల కారణంగా వ్యవసాయం కలిసి రాక రైతులు ఆర్థికంగా చితికిపోతున్నారు. ఈ నేపథ్యంలో ప్రత్యామ్నాయంగా పశు పోషణ ద్వారా రైతులకు ఆదాయ మార్గాల పెంపునకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. పశు గ్రాసం, పశు సంరక్షణతో పాటు అన్ని సంక్షేమ, అభివృద్ధి పథకాలు పారదర్శకంగా చేపట్టాలని నిర్ణయం తీసుకున్నది. గత ఏడాది జిల్లాలో పశు గణన నిర్వహించారు. సుమారు రెండు లక్షల అరవై వేల మంది పశు పోషకుల వద్ద 1,87,579 ఆవులు, 2,03,524 గేదెలు, 1,80,424 గొర్రెలు, 1,99,479 మేకలు ఉన్నట్టు పశు గణన సర్వేలో తేల్చారు. దీని ఆధారంగా ఆధార్‌తో అనుసంధానం చేసిన ఫోన్ నంబరును రైతుల నుంచి తీసుకుంటున్నారు. జిల్లాలో 2.6 లక్షల మంది రైతులు ఉండగా, ఇప్పటికి రూ.2.10 లక్ష మంది రైతులకు సంబంధించి ఆధార్ అనుసంధానం ప్రక్రియ పూర్తి చేశారు. ఇంకా 50 వేల మంది నుంచి వివరాలు సేకరించాల్సి ఉంది. ఈ నెల 10వ తేదీలోగా లక్ష్యాన్ని పూర్తి చేయడానికి పశు సంవర్ధక శాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. పశు సంవర్ధక శాఖ ఏడీ డబ్ల్యు రాంబాబు వివరణ కోరగా, సబ్ డివిజన్‌లో ఆధార్ అనుసంధానం ప్రక్రియను సకాలంలో పూర్తి చేయాలని పశు వైద్యులు, సిబ్బందిని ఆదేశించినట్టు తెలిపారు.

## ఎండిపోయిన గొల్లపాలెం రాయపురాజ్ చెరువు



**సబ్బవరం , ఆగస్టు. 02 ( మనం న్యూస్ ) :** మండలంలో ఎల్‌నినో ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. తీవ్రమైన వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది లోటు వర్షపాతం నమోదైంది. గత కొన్ని రోజులుగా మేఘాలు ఊరిస్తూ ఉస్సూరుమనిపిస్తున్నాయి తప్పా.. చుక్క చినుకు నేలకు జారడం లేదు. దీని ఫలితంగా కళకళలాడాల్సిన సాగునీటి చెరువులు చుక్కనీరు లేక వెలవెలబోతున్నాయి. ఈ ఏడాది గంటి పంట కూడా దాదాపుగా దెబ్బతిన్న వాతావరణం కనిపిస్తోంది. మే, జూన్ నెలల్లో కురిసిన వర్షాలకు రైతులు గంటి నాట్లు వేశారు. వేసిన వారం పది రోజులకే వరుణ దేవుడు ముఖం చాటేయడంతో ప్రస్తుతం గంటి చేలు కూడా ఎండిపోయే దశకు చేరుకున్నాయి. చాలా గ్రామాల్లో భూమిలో పదును లేక చేనులో ఎదుగుదల లేకుండా పోయింది. దీంతో రైతులు కూడా ఆశలు వదులుకున్నారు. సబ్బవరం, బొండావానిపాలెం, గొటివాడ, అమృతపురం, అంతకాపల్లి, మొగలిపురం, అసకపల్లి, గుల్లేపల్లి, గొల్లపాలెం, ఆరిపాక, టెక్కలిపాలెం, వంగలి, తదితర గ్రామాల్లో రైతులు వరి నారు పోసేందుకు దుక్కులు చేసి పొలాలు సిద్ధం చేశారు. వర్షాలు పడితే నాట్లు వేయవచ్చన్న ఉద్దేశంతో చాలా గ్రామాల్లో దమ్ము చేసి, గొప్పులు తవ్వి వరి నారు పోసేశారు. ఎంతకీ వర్షం పడకపోవడంతో నారు మళ్లు నెర్రలు ఇస్తున్నాయి. భూమిలో తడి లేక ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సబ్బవరం ప్రజలకు వరి సాగే ప్రధాన ఆదాయ వనరు. ఎక్కువ మంది రైతులు వరి, పాడి, ఉద్యాన పంటలు సాగు చేసుకొని జీవనోపాధి పొందుతారు. ఎటువంటి నీటి ఆధారం లేని రైతులు ఇక్కడ ఉన్నారు. మండలంలో సాధారణ వరి విస్తీర్ణం 3,400 ఎకరాలకు గాను సుమారు 4,600 మంది రైతులు సాగు చేస్తున్నారు. కాగా గతేడాది మే, జూన్, జూలై నెలల సాధారణ వర్షపాతం 380 ఎంఎం కాగా, 425 ఎంఎం వర్షపాతం(45 ఎంఎం అధికం) నమోదైంది. అదే ఈ ఏడాది మూడు నెలల వర్షపాతం 380 ఎంఎం కాగా, కేవలం 165 ఎంఎం వర్షపాతం మాత్రమే నమోదైంది. సగానికిపైగా(215 ఎంఎం)లోటు వర్షపాతం నమోదైంది. తేలికపాటి పంటలు వేసుకోవాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ నెల 15వ తేదీ తరువాత వర్షాలు పడే అవకాశం ఉందని కూడా చెబుతున్నారు. జిల్లాలో సెప్టెంబరు 15 తరువాత కూడా వరినాట్లు వేసిన సందర్భాలు ఉన్నాయని అంటున్నారు. రైతులు సంప్రదాయ పద్ధతిలోనే కాకుండా కాలానుగుణంగా మార్పులు చేసుకుంటూ వెద పద్ధతిలో వరి వేసుకుంటే మేలని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు.